కథ

# మేరా గావ్‌కో జానా!

## (మా ఊరెళ్ళాలి)

**మధురాంతకం నరేంద్ర**

"వో పీపల్‌కా జేడ్ యీద్గాకీ జునూబ్‌కీ తరఫ్" కింది పెదవిని పాన్ పరాగ్‌తో ఎఱ్ఱబడ్డ పళ్ళతో నొక్కిపట్టి, కోపంగా అరిచాడు ముదస్సర్.

"జావ్ జావ్‌రే స్సువ్వర్! వో యీద్గాకీ షుమార్ కీ తరఫ్" బీడీని గట్టిగా పట్టుకున్న పళ్ళ మధ్యలోంచీ ఫరూఖ్ మాటలు రౌద్రంగా వెలువడ్డాయి.

"ఆ పీవల్ చెట్టంటే యేందో, అది మీ ఊర్లో యే పక్కన యిరగబడిందో యిప్పుడెందుకురా? దేశంగాని దేశం వచ్చుండేదెందుకు? నోర్మూసుకొని వచ్చిన పని చెయ్యండి" అని పెద్దగా మందలించాడు బత్తయ్య.

దాదాపు నూరు చదరపు గజాల ఖాళీస్థలంనిండా రకరకాల పిచ్చిమొక్కలు పెరిగిపోయి ఉన్నాయి. చుట్టూ కట్టిన ప్రహరీగోడ దీనంగా తన లోపలున్న యిటుకరాళ్ళను బయటపెడుతోంది. ప్రహరీలోపల వో మూలగా కాపలావాళ్ళకోసం కట్టిన సిమెంటు యిటుకల షెడ్డుపైన యాస్‌బెస్టాస్ రేకులు మధ్యాహ్నపు ఎండ తీవ్రతను యింకా ప్రతిఫలింపజేస్తూనే వున్నాయి. కిటికీలు లేకపోవడంతో చీకటికొట్టులా కనబడుతున్న షెడ్డుముందు, రేకు తలుపు పక్కన పాత సైకిలొకటి దారి తప్పివచ్చిన యాత్రికుడిలా నిలబడి వుంది. ప్రహరీ గోడకవతల రోడ్డుపైన బస్సులూ, ఆటోలూ పరుగెత్తడమొకటే తమ పని అని చెబుతున్నట్టుగా పరిగెడుతున్నాయి.

వున్నట్టుండి తననేదో దెయ్యం ఆవహించినట్టుగా "జనూబ్ కీ తరఫ్... జాకర్ దేఖోరే కుత్తేకే బేటా!" అని అరుస్తూ ముందుకు గెంతి, తన బలమంతా వుపయోగించి ఫరూఖ్ చెంప చెళ్ళుమనింపించాడు ముదస్సర్. ఎదురుచూడని దాడితో ఫరూఖ్ కాస్సేపు విభ్రాంతుడైపోయాడు. కానీ వెంటనే తేరుకొని పులిపిల్లలా పైకెగిరి, ముదస్సర్ వీపు వంచి పిడిగుద్దులు గుద్దసాగాడు. ముదస్సర్ చివాలున వెనుదిరిగి, ఫరూఖ్ శరీరాన్నంతా తన చేతులూ, కాళ్ళతో పెనవేశాడు. యిద్దరూ వొకరిపైకి వొకరెక్కుతూ, నేలపైన పడి దొర్లసాగారు. అసలే చినిగిన వాళ్ళ దస్తులు, మరింతగా చినిగి, చీలికలు పేలికలై వేలాడసాగాయి. తన శక్తినంతా ఉపయోగించి వాళ్ళిద్దరి శరీరాలను దూరదూరంగా విడగొట్టడానికి ప్రయత్నించిన బత్తయ్య, అలసిపోయాక, "కొట్టుకొని సావండి. నాదేం పొయ్యింది!" అని విసిరి కొడుతూ దూరంగా వచ్చేశాడు.

"ఠైరోరే... రుకోరే... పిర్‌బీ జగడా షుర్‌కరాయా తుమ్.. తుమ్ దోనోకా చమడా నికాల్నాపడతా..."

కేకలు వినబడగానే బత్తయ్య తిరిగిచూశాడు. రేగిన జుట్టుతో. మాసిన దుస్తులతో, బక్కచిక్కిన శరీరంతో, వంగిన వీపుతో పాత చీపురులా కనబడుతున్న యువకుడు. హవాయి చెప్పులేసుకున్న కాలితో పాత సైకిలుస్టాండు వేస్తున్నాడు. బత్తయ్యకేసి చూసి, ముఖం చిట్లించుకుని "యేమి అన్నా! నువ్వా వచ్చినావ్?" అని అడిగాడతను.

"రాకపోతే నాకు జరిగితిందా తేజూ! నువ్వు నాకు మస్టరిచ్చి రెండువారాలయ్యింది. యీ పొద్దు నువ్వు దుడ్డిస్తేనే రేత్రికి మాకు కూడు..." అన్నాడు బత్తయ్య కోపంగా.

తేజూ గడపపైనున్న బొరకలోంచి పాత తాళాన్ని బయటికి లాగి, షెడ్డు తలుపులు తెరుస్తూ "క్యోంరే! క్యోం యితనా లేట్ ఆయా? మై దో పెహర్‌కో ఆనేకో బోలానా?" అని కొట్టుకోవడం ఆపిన యువకులిద్దరినీ గదమాయించాడు. ముదస్సర్ రొప్పుతూ "తూమీచ్ బోలో భయ్యా? వోపీపల్‌కా జేడ్ యీద్గాకో కిస్ తారాహ్ హై.. జునూబ్‌హైనా?" అని అడిగాడు. అతడి మాటలు పూర్తిగాకమునుపే ఫరూఖ్ పెద్దగా వురిమి, "వో షువార్‌కీ తరఫ్ హైరే స్సువ్వర్‌కే బేటా! కితనా బార్ బోలానా తుమ్‌కో గాండూ!" అని రుసరుసలాడాడు.

తేజూ వాళ్ళిద్దరినీ విసుగ్గా చూశాక "చూడు అన్నా! వీళ్ళ కోసరం పూరా టౌనంతా చక్కర్ గొట్టి కొత్తకామ్ తెచ్చి నా... వీళ్ళు వీళ్ళగావ్‌లో యీద్గాలో వుండే పీపల్ చెట్టు - రాగిచెట్టు - అన్నా యే పక్కనుంది అని జగడం పోతా వుండార్.." అంటూ బత్తయ్యకు ఫిర్యాదు చేశాడు.

"భయ్యా! తుమ్ సచ్ బోల్‌తా యానై?" ఫరూఖ్ గింజుకున్నాడు.

"సాల్‌కు రెండుతూర్లు - రంజాన్‌కూ, బక్రీద్‌కూ నమాజ్ చేసేకి ఖబరస్తాన్‌కు పొయ్యినప్పుడు చూసే జేడ్ అన్నా అది... అదే పక్కన వుంటిందో యెపురికి యాద్ వుంటింది?" అన్నాడు తేజూ వుదాసీనంగా.

"ఖబరస్తాన్ అంటే స్మశానమేగదా! ఆ మాట జెప్పు. పుట్టి భూమ్మీద పడిన నరపురుగులంతా కడాకరికి చేరుకునే సొంతూరు గుంతేలో! అందుకనే వాళ్ళట్ల గిచ్చులాడుకునేది..." అంటూ బత్తయ్య నవ్వేశాడు.

"అసలు వీళ్ళిద్దరి వూరు, మా గావూ వొగిటి గూడా గాదు అన్నా! నాకు వీళ్ళ యీద్గా గురించి యేం తెలిస్తింది? మాది కిషన్‌గడ్... వీళ్ళుది మా

ససురాల్‌కా గావ్... మౌలీగడ్.. జైపూర్‌నించీ అజ్మీర్ రూట్‌లో రామ్‌గడ్.. రామ్‌గడ్ సే కిషన్ గడ్ తీస్ పర్ దోమైల్.. కిసన్‌గడ్‌సే మౌలీగడ్ బీస్‌పర్ తీన్ మైల్..." అని వివరించాడు తేజూ...

"బీస్ పర్ తీన్ నై... బీస్ పర్ పాంచ్" ముదస్సర్ మళ్ళీ అడ్డు తగిలాడు.

"నై నై.. వో బీస్‌పర్ తీన్...తుమీచ్ సచ్ భయ్యా!" ఫరూఖ్ వుక్రోషంతో అరిచాడు.

"బీస్‌పర్ తీన్ నై... బీస్‌పర్ పాంచ్..."

"నై నై... బీస్‌పర్ తీన్..."

" సువ్వర్... తుమారా హడ్డీ తోడూంగా..."

"కుత్తే... తుమారా చమ్డా నికలూంగా..."

ముదస్సర్ పైకి వురకబోతున్న ఫరూఖ్‌ని దూరంగా లాగి "గువ్వదొక్కిన టెంకాయ మాదిరిం తుండావు. అంతెత్తు మడిసి పైకి ఎగిరెగిరి దూకతాండావు. వాడుగాని సరింగా రెండంటిస్తే యీడ్నే యీడిగిలబడతావు. గొమ్మునుండు. కడుపు చేత్తో బట్టుకొని యేపూరికొస్తామో అదే మన వూరు. ఆ మాటకొస్తే ఎప్పుడూ అడువుల్లో తిరిగే యెరక లోల్లం మేం. ఇప్పుడా అడివిని దొంగల్దోలేసి, యీ టవునులో కొచ్చి చేరిపోలేదా?" అని కసిరాడు బత్తయ్య.

ఫరూఖ్ బత్తయ్యకేసి యెగతాళిగా చూసి వెకిలినవ్వు నవ్వి" నువ్వు వాచ్‌మెన్‌గా వుండావు.. వొక గర్‌నించీ యింకో గర్‌కు పోతావు. తుమ్‌కో గావ్, గర్‌కైసే మాలూమ్ హోతా అన్నా! మేరా గావ్ కైసాహై తుమ్‌కో నహీ మాలూమ్..." అని దబాయించాడు.

"తుమార్ గావ్ మై క్యాహైరే! పానీ నై.... గర్ అచ్చానహీ... వో పూరా గలీజ్ హైరే!..." తేజూ విదిలించి పారేశాడు.

"వొయిసా బోల్‌నక్కో బాయ్!" ముదస్సర్ విరుచుకపడ్డాడు. "వున్ కుయ్యేకా పానీ కితనా అచ్చాహోతా! వో మజ్జిడ్‌గా యీద్గా బహుత్ అచ్చాహోతా! వోగర్, వో దాబిడీ, వో మురిగీ, వో... వో" అరమోడ్పు కళ్ళతో చెప్పుకుపోతున్న ముదస్సర్ మేలుకునే కలగంటున్నట్టు కనిపిస్తున్నాడు.

గూనిగా వంగిపోయిన శరీరాన్ని వెనక్కు వంచి, మెటికలన్నీ విరిగేలా నీలిగాక "యీ మార్బుల్ లేయింగు కామ్‌లో నా సర్వీసెంతో వీళ్ళకేం తెలుసు అన్నా! నేను యీ తిరపతికొచ్చే పాంచ్ సాల్ అయ్యింది" అంటూ నిట్టూర్చాడు తేజూ.. "యేక్ హజార్ పాంచ్ సౌమైల్‌కా దూర్.. రైల్లో రెండు దినాల సఫర్.... యిత్‌నాదూర్ వచ్చింది యెందూకు అన్నా? పైసా జమాచేసికోని గావ్‌కు పోతే యిజ్జత్.... లేకపోతే గావ్ వాలే మనల్ను బదనాం జెయ్యరా అన్నా! బంధువులు మజాక్ చెయ్యరా? సవేరేనించీ షామ్‌దాకా వూరు చక్కర్లు తిరిగేది, కొత్తకామ్ పట్టుకునేది ఎవురికోసం? యీ బేవకూఫ్‌లకు గాదా అన్నా!?"

"నీకు చేస్తావుండే పని అవగొడదామనే దానికంటే కొత్తపని కోసరం యెతికేదంటేనే ఇష్టంలే తేజూ!" బత్తయ్య విసుక్కున్నాడు. "పండగ నెలలోపల గృహ ప్రవేశం చెయ్యాలని ఇంటి గల్లాయన రంపు జేసి పోయినాడు. పనొప్పించు కునేటప్పుడు నీ దగ్గిర నలుగురు మనుషులుండారని చెప్పినావు. పని ఆరంబంగాకముందర్నే మీ తమ్ముడ్ని వూరికంపిం చేసినావు. నువ్వేమో ఎప్పుడూ వూరిపైన బడి తిరగతావు. ఇద్దరితో పని సక్రంగా అవడంలేదని యింటిగల్లాయన దూంధాం అంటే నన్ను కూలీకి రమ్మని పిలిస్తివి. తీరా పని జెయ్యించుకోని రెండు వారాలుగా మస్టరీకుండా తిప్పించుకుంటావుండావు. కిష్టానగరం నించీ యీ తిరచానూరు రోడ్డు నాలుగుమైల్లుండాది. అసలే మీ తెల్లరాయి కాలుపైన పడి కుంటతావుండాను. ఇంతదూరం సైకిలు తొక్కుకొని వచ్చేదానికి నావల్లెట్లయితాది?"

"ఇంత షెడ్డు టవన్లో అయితే కిరాయీ నాచా అయితింది అన్నా! యీ షెడ్డువోనరుది మా రాజస్తానమే! ఎప్పుడైనా మార్బుల్ మండీ పెట్టుకుం దామని యీ జమీన్ బేరం జేసినాడు. అందుకని పాంచ్ సౌక్ మాకు కిరాయికిచ్చినాడు..." అన్నాడు తేజూ.

"మేం లేకపోతే యీ షెడ్డులో కోన్ రహేగా అన్నా! వున్ కో కిరాయీ మిల్‌గయా? యిస్ జమీన్‌కో వాచ్‌మేన్‌బీ మిల్‌గయా! యిస్‌గర్‌మే పానీబీ నై.. వో బాహర్ గర్‌సే పానీ లానా..." ఫరూఖ్ ఆనందంగా నవ్వుతూ చెప్పాడు.

"భయ్యా! ముజ్‌కో దోహజార్ దేవ్... మై గర్‌జానా..." మరచిపోయిన విషయం జ్ఞాపకం వచ్చినట్టుగా ముదస్సర్ గట్టిగా అరిచాడు.

"పెహలే మై గావ్‌జానా... మేరా తీన్ హజార్ దేవ్... " ఫరూఖ్ గొంతు చించుకున్నాడు.

"మేరా భయ్యా సల్మాన్ వూరినించీ వచ్చినాంకే వీళ్ళను గావ్‌కు అంపించేది... వాళ్ళను కామ్ పూరా చెయ్యమని చెప్పు అన్నా!" తేజూ పళ్ళు పట పటా కొరికాడు.

వుత్తరం వైపు కొండల దగ్గిరనుంచీ సుడులు రేపుకుంటూ వచ్చిన పిచ్చిగాలి షెడ్డుతలుపును పెద్ద శబ్దమొచ్చేలా వెనక్కుతోసింది. ముగ్గురు మనుషులు పడుకుంటే యిరుకనిపించే షెడ్డులోపల అల్యూ మినియం పాత్రలు నాలుగూ, కిరోసిన్ స్టవ్వొకటీ, చిన్న ట్రంకు పెట్టెలు రెండూ కనబడుతున్నాయి. గోడలకు కొట్టిన చీలలకు మాసిన చొక్కాలూ, ప్యాంట్లూ వేలాడుతున్నాయి.

"చూడు అన్నా! ఆ ట్రంకుతో నేను తిరుపతి కొచ్చినా..." అంటూ తేజూ మళ్ళీ నిట్టూర్చాడు. "అప్పుడు యిండ్ల వోనర్లే కిషన్ గడ్‌కు పోయి లారీల్లో మార్బుల్ తెస్తావుండిరి. బండల లేయింగ్ కామ్ మాకిస్తావుండిరి. కానీ యిప్పుడు రాజస్తాన్ షేట్లులు బండల మండీలు తెరిచేసినారు. అన్ని మండీలకు వాళ్ళ లేయింగ్ ఆద్మీ వుండారు. మాకు కామ్ తగ్గిపోయ్యింది. ఇప్పుడు ఈ ఊరి ఆద్మీ కూడా మా కామ్ షురూ జేసినారు. కామ్ మిల్‌నా బహుత్ ముష్కిల్ హోగయా! యింత దూర్ వచ్చింది, ఇంత ముష్కిల్ కామ్ చేసేది ఎందుకో యీ జానవర్‌గాళ్లకు మాలూమ్ హోతానై అన్నా..." చెబుతూ చెబుతూ అలాగే గోడ కానుకుని, కళ్ళు అర మోడ్చుకొని, తనతో తాను మాట్లాడుకుంటున్నట్టుగా తేజూ చెప్పసాగాడు. - కిషన్‌గడ్‌లో హమారా జోబిడీ చానా డామేజీలో వుంది. జల్దీసే మరమ్మత్ కర్‌నా... మేరా బావ్‌కో బీమారీ... దవాఖానాకు లేజానా... మ్యాకో పైసాబేజానా... మేరా బెహెన్‌కో షాదీ కరానా... అవుర్... అవుర్... మేరా బీవీ.... మేరా బీవీ... గావ్ జానా...



గుత్తి నారాయణరెడ్డి సాహితీ పీఠం, జోళదరాశి, బళ్ళారిజిల్లా ద్వారా రచయిత శ్రీ అంబల్ల జనార్ధన్‌గారికి ది: 17-5-2009న సాహితీపురస్కారం. (ఎడమనుండి కుడికి) గరికపాటి నరసింహారావు, అంబల్ల జనార్ధన్, గుత్తి చంద్రశేఖరరెడ్డి.

"వోపీపల్ కా జేడ్ యీాద్గాకీ షుమర్‌కీ తరఫ్..." ఫరూఖ్ పలకరించాడు.

"నై నైరే.. వో యీాద్గాకీ జునాబ్‌కీ తరఫ్" ముదస్సర్ గొణిగాడు.

దూరంగా ఉత్తరాన శేషాద్రి కొండలు చీకటితో కలవడం కోసం నల్లబారుతున్నాయి. అలిపిరి కొండ పైన నామాలూ, శంకుచక్రాలూ వెలిగాయి. ప్రహరీ గోడ కవతల రోడ్డుపైన వాహనాలు పరిగెడుతూనే వున్నాయి.

"మొబ్బయిపోతావుండాది. యింటికాడ నా పెండ్లాం వొంటిగా వుంటుంది. నేను బిన్నాగా పోవాల్ల... నా దుడ్డీయ్ తేజూ" అని అడుగుతూ తిరిగి చూసిన బత్తయ్య" అరరే! తేజూ! మీ తమ్ముడు ఆటో దిగతా వుండాడు" అని వుత్సాహంగా ప్రకటించాడు.

తలుపులేని ప్రహరీ గోడముందు ఆగిన ఆటో లోంచీ పార్సిల్లోంచీ బయటికి తీసిన కొత్త బ్రష్షులా కనబడుతున్న యువకుడొకడు దిగుతున్నాడు. అతడి వెనకే రోజారంగు కాగితం పూలమొక్కలాగున్న స్త్రీ రెండు కర్రల గుడ్డసంచీ పట్టుకుని దిగుతోంది.

ముదస్సర్ చివాలున పైకిలేచి, ముందుకు పరుగెత్తి, ఆటోలోంచి దిగిన యువకుడ్ని కౌగలించు కొని" అరర్రే సల్మాన్! తుమ్ గావ్ షే కబ్ నికలారే!" అంటూ వూపి పారేశాడు.

ఆ వెనకే పరిగెత్తుకొచ్చిన ఫరూఖ్ "బాబీ! బాబీ... తుమ్‌బీ ఆగయా!" అని కేరింతలు గొట్టాడు. తన కొత్త చొక్కాకంటిన దుమ్మును రుమాలుతో దులుపుకుంటూ సల్మాన్ ముందుకొచ్చి, సిగ్గుపడుతూ "భయ్యా! బాబీ సునానీ.... మై అబ్ ఆనక్కోకర్‌కో షరత్ కియా.... మగర్ సునానీ..." అన్నాడు.

గులాబీరంగు నూలు చీర ముసుగులో ముఖం దాచుకున్న యువతి నేలలోకి వేళ్ళు దిగిపోయిన మొక్కలా అక్కడే నిలబడిపోయింది.

"మా తేజూ భయ్యా బీవీ అన్నా!..." అంటూ ఫరూఖ్ ఆమెను బత్తయ్యకు పరిచయం చేశాడు.

"నీ పెండ్లాం వస్తావుండాదని నాతో వొకమాట ముందుగా చెప్పగూడదా తేజూ! తొలీ తడవ యీ వూరొస్తా వుండాది. నా పెండ్లాంని పిలుచుకో నొచ్చుంటే యిన్ని ఎర్ర నీళ్ళయినా దిష్టితీసి పోసుణ్ణు" అని నొచ్చుకున్నాడు బత్తయ్య.

"ఆవో బాబీ.. యెహీచ్ హమారా గర్.. అందర్ ఆవో..." అంటూ సల్మాన్ ఆమెను పిలిచాడు. ఆమె తలవంచుకుని షెడ్డులోపలికి నడుచుకెళ్ళిపోయింది.

ఆమె లోపలికెళ్ళిన తర్వాత తలపైకెత్తిన తేజూ ఆనేకే పెహెలే ఫోన్ కర్నానీ... బేవకూఫ్" అంటూ తమ్ముడికేసి వురిమిచూశాడు.

"అరేయ్ సల్మాన్! హమారా నానీ కైసీ హైరే.. వో మురిగీయోంకీ దాబిడీ, హమారా బాకా సేకిల్.. అవుర్ అవుర్... మేరీ మా... వోసబ్ అచ్ఛాహైనా..." సల్మాన్ ముఖంలోకి కళ్ళార్పకుండా చూస్తూ ముదస్సర్ అడిగాడు.

"మేరా బాబీ బయ్యా క్యా బోలారే? మేరా అపా, బైజాన్, అవుర్.. అవుర్" ఫరూఖ్ ప్రశ్నలడగడం లోనూ ముదస్సర్‌తో పోటీ పడ్డాడు.

"అవుర్ తుమారా బీవీ బీ అచ్ఛీహై..." అని నవ్వుతూ సల్మాన్ సిగ్గుపడ్డాడు.

"యీ ఫరూఖ్‌కు పెండ్లయ్యిందా?" అంటూ బత్తయ్య ఆశ్చర్యపోయాడు.

"వుస్ కో దోసాల్‌కా బేటీ బీ హై" అన్నాడు సల్మాన్.

"యే తేజూ బీ నాకంటే చోటా... యే సబీలోగ్ ముజ్‌సే బహుత్ చోటా వుమర్..." అంటూ ఫరూఖ్ పెదవులపైన మొలిచిన రెండు, మూడు వెంట్రుక లను మీసంలా మెలితిప్పాడు.

మేమంతా ఉండామని పెండ్లాంను పలకరించే దానికి సిగ్గుపడతాండావా తేజూ! కొంచేపు మమ్మల్ని బయటకు పొమ్మంటావా! అంటూ బత్తయ్య యెకసెక్క మాడాడు. మూటలా ముందుకు వంగిపోయి కూర్చున్న తేజూ తొండలా తల మాత్రం పైకెత్తాడు. అతడి కనురెప్పలు టపటపలాడాయి. చూపుల దారాలు తెగిన గాలిపటాల్లా తత్తళించాయి.

"మా భయ్యాకెప్పుడూ షరమే అన్నా! నిఖా అయినాంక, జుల్వా అప్పుడు బాబీనెత్తుకోమంటే భలే పరేషాన్ అయినాడు" అన్నాడు సల్మాన్ పళ్ళన్నీ కనిపించేలా నోరంతా తెరిచి నవ్వుతూ.

"చోటీ వుమర్ పిల్లకాయికి నిఖా జేస్తే అంతే అన్నా! అదే నేనైతేనా...", ఫరూఖ్ మళ్ళీ మీసంకోసం పెదవుల పైన చేత్తో వెతుక్కున్నాడు.

"జుల్వా అప్పుడు యిన్‌కా బీవీ యిన్‌కో వుటాకర్ లేగయా!" అంటూ సల్మాన్ పడీ పడి నవ్వసాగాడు.

బత్తయ్య వాళ్ళందరితోనూ తన నవ్వులు కలగలిపాక "సల్మాన్ వస్తానే ఊరికి పోవచ్చని సంతోషపడిపోతే చాలదు. ఇంతదూరం పయానం చేసివచ్చిన ఆడకూతిరికి కనీసం టీ నీల్లయినా తేపోండి" అని మందలించాడు.

"చాయ్ గీయ్ నక్కో! తుమ్ తీనో జాకో కిష్టానగర్‌మే రాత్‌కామ్ కరో... కామ్ వహా జల్దీ హోనా... దూసరా గర్‌మే బీ పాలిస్ కర్నా... జావ్ జావ్" అన్నాడు తేజూ నిర్లిప్తంగా...

"చూడు అన్నా! దోపెహర్‌దాకా రారా అని సతాయించినాడు. యిప్పుడు జావ్ జావ్ అంటాడు"

## ఉద్రిక్తరేఖ

**డా॥ ఎన్.గోపి**

కవిత్వాన్ని ప్రేమిస్తాన్నేను
కవుల్నికాదు.
అదేమిటి?
పైరును ప్రేమిస్తూ
మట్టిని మర్చిపోయినట్టు.
కవిత్వాన్ని ప్రేమిస్తాన్నేను
కవిత్వంలో కనిపించేకవుల్నీ ప్రేమిస్తాను.
కవిహృదయాన్ని పట్టుకునే ప్రయత్నంలో
ఊహల్లోకి గాలిపటాలెగరేస్తాను.
ఎంత అచ్చమైన కవిత!
ఎంత స్వచ్ఛమైన భావన!!
సంవేదనలు సోకి
ఆకాశం ఎరుపెక్కినట్టు.
కుండలో చేయిపెట్టి కలిపినట్టు
ఒకజ్వరం! ఒక భాస్వరం.
ఒక్కొక్కమాటను
నెత్తుటిలో ముంచి తీసినట్టు.
నిండుచందురుణ్ని
యాపిల్ ముక్కలుగా కోసినట్టు
ఒక పదును! ఒక పదను!!
కవిత్వంలో నిత్యాన్వేషణ సాగిస్తానుగాని
కవికోసం మాత్రం అంగలార్చను
కవి పద్యానికి మూలకర్తకదా!
కావొచ్చుగానీ
యుగయుగాలుగా
పొరలుపొరలుగా పేరుకపోయి
మాగీమాగీ పక్వానికొచ్చిన
భావపరంపర, అనేకానేక సన్నివేశాలనూ
సందర్భాలనూ
గుండెభరిణలో కుక్కిన ఆక్షణం
ఆఒక్కక్షణమే పద్యానికి మాతృక.
సృష్టికి వేదికగా ఉన్న
కవిని కలుసుకొని ఏంచెయ్యాలి?
కవిత్వమే అతని నిజాయితీ పరిచయం
అందుకే వ్యక్తికి నమస్కారం
అతని నిసర్గ శక్తికి నివాళి.

ఫరూఖ్ ముఖం ముడుచుకున్నాడు.

“రాత్ కా కామ్ మైనహీ కర్‌సక్‌తే... అవుర్ మై కల్ సవేరే రేల్ పకడ్‌కర్ గర్‌జానా! మేరా కమాయి ముజ్‌కో దేవ్...” అన్నాడు ముదస్సర్ నిక్కచ్చిగా....

“మై కల్‌కో...” అంటూ ఏదో చెప్పబోయిన సల్మాన్ అన్న కోపంగా చూడగానే షెడ్డులోపలికి జారుకున్నాడు. పాత చొక్కా ప్యాంటులు తీసుకుని షెడ్డువెనకాలకెళ్ళి దుస్తులు మార్చుకోసాగాడు.

“మై జల్దీసే స్నాన్‌కర్‌నా... కల్ సవేరే గావ్ జానా!” అని చెబుతూ ముదస్సర్ షెడ్డులోపలినుంచి ప్లాస్టిక్ బక్కెట్ తీసుకొచ్చాడు.

“అవురేక్ బకెట్ పానీ భీ లావ్... బాబీకేలియే!” అన్నాడు సల్మాన్.

అందరినీ కలియజూశాక “తేజూ! నా దుడ్డియ్యి! నేను పోవాల్ల” అన్నాడు బత్తయ్య పైకిలేచి, సవకం విదిలించి భుజంపైన వేసుకుంటూ...

తేజూ రెండు యాభై రూపాయల నోట్లు ముందుకు చాపి మిగిలింది రేపు షామ్‌కో ఇస్తాను అన్నా... అయిపోయిన గర్ కామ్ కా పైసా రేపు వస్తుంది. మా సల్మాన్‌ను గూడా నీ సైకిల్‌లో లేజావ్... రాత్ కామ్ కరో... రాత్ కామ్‌కు బీస్ పర్ పాంచ్ జ్యాదాయిస్తా...” అన్నాడు తేజూ..

“ముజ్‌కో నీంద్ అతా హై! మై యహీ సోతే.... నువ్వు పో... అని కసిరాడు ఫరూఖ్..

“యిక్కడ్నా? ఈ జానెడు కొంపలో నువ్వెట్లా పడుకుంటావ్ పోదాం. రా! అన్నాడు బత్తయ్య నవ్వుతూ.

“ఈ షెడ్‌లోనే మేం చార్ ఆద్మీ పండుకోలేదా?” ఫరూఖ్ వాదించాడు.

“నీకు పెండ్లిగూడా అయ్యిందంటా వుండారు. మొగుడు పెండ్లాలుండే కొంపలో నువ్వెట్ల దూర తావు? తూతూ! సిగ్గులేదా! పైకి లేచి రా, పోదారి...” అని దబాయించాడు బత్తయ్య.

నీళ్లు నిండిన ప్లాస్టిక్ బక్కెట్‌తో తిరిగొచ్చిన ముదస్సర్ “వో గర్‌కా బుడ్డీ పానీకి రావొద్దని గాలాందేతా...” అన్నాడు. షెడ్డులోపలికెళ్లి, తేజూ భార్యతో ఏవో మాట్లాడుతూనే బట్టలు తీసుకున్నాక షెడ్డు వెనకున్న నీళ్ళ తొట్టి దగ్గరికెళ్ళిపోయాడు.

షెడ్డులోపల గిన్నెలు దొర్లుతున్న చప్పుడయ్యింది.

సల్మాన్ లోపలికి తొంగిచూసి “క్యా హోనా బాబీ!” అని అడిగాడు. తరువాత బయటికి తలతిప్పి “బాబీకో పానీ హోనా!...” అన్నాడు. తేజూ ఉరిమి చూడగానే సత్తుదేగిశా తీసుకొని ప్రహరీ దాటుకొని వెళ్లిపోయాడు.

ఆదరా బాదరా స్నానం ముగించి, తడివొంటికే బట్టలు మార్చుకొని వచ్చిన ముదస్సర్ “మేరా పైసా జల్దీదేవ్... మై కల్ సవేరీ రైల్‌కో గావ్ జానా!” అన్నాడు కరకుగా...

“మై పెహలే జానా... తుమ్ రుకో...” అరిచాడు ఫరూఖ్.

“అబ్ మై కిస్‌కీ బాత్ సున్‌తా నై... మై జానా! మై జాతూ! వొత్తాచ్... మేరా బాగ్ బీ రెడీ హోగయా!” అని చెబుతూ ముదస్సర్ షెడ్డులోంచి జిప్ బాగ్గొకటి తీసి చంకకు తగిలించు కున్నాడు.

“అబ్ పైసా నైరే... కల్ దేతూంలే రొకో...” అంటూ తేజూ ముదస్సర్ ప్రయాణాన్ని వాయిదా వేయించడానికి ప్రయత్నించాడు.

“దేతో దేవ్... నైతో జావ్. మై తయార్ హోగయా... కల్ సవేరే మై నికల్‌తాహూ... బస్...” అన్నాడు ముదస్సర్ మాటల్ని వొత్తి పలుకుతూ...

సత్తు దేగిశానెత్తుకుని తిరిగొచ్చిన సల్మాన్ పరవశంగా “వో అవురత్ అబీబీ గాలియాం దేతా హై” అన్నాడు.

అబ్ తుం జల్దీ కృష్ణానగర్ జావ్... యే దోనోబీ వో సేకిల్‌మే ఆతే.... తుమ్ జావ్‌రే జావ్...” పాన్ పరాగ్ తుంపరలు రాలుతుండగా, చేతులు పెద్దగా తిప్పుతూ తేజూ గొంతు వుగ్గబట్టుకొని అరిచాడు. ఫుట్‌పాత్‌పైన ఆపేక్షగా కొనుక్కున్న రంగురంగుల చెప్పుల్ని తొడుక్కున్నాక “అబ్ చలో అన్నా”! అన్నాడు సల్మాన్ నీరసంగా.

“యే బురా హైరే... ముజ్‌కో టోకరా దేకర్ జానక్కోరో” అని ఫరూఖ్ అరుస్తూనే ఉన్నాడు.

“మేరా పైసా దేవ్‌రే!” అని ముదస్సర్ దబాయిస్తూనే ఉన్నాడు.

రోడ్డు పైకొచ్చాక బత్తయ్య పంచపైకెగ గట్టుకొని సైకిల్ సీటు పైకెక్కాడు. సల్మాన్ వెనుకస్టాండుపైకి ఎగిరి కూర్చొని “చల్ చల్ మేరా గాడి!” అని పెద్దగా పాడబోయాడు. తరువాత “అబ్ మేరా భయ్యాకా ఖేల్ ఖతమ్... ఖతమ్” అంటూ అదే రాగంలో పాడసాగాడు.

తిరుపతికి తిరుచానూరు మధ్య తిరుగుతున్న వాహనాలు ఎవరో తమను తరుముతున్నట్టుగా దౌడు తీస్తున్నాయి. దూరంగా ఉత్తరాన శేషాద్రి కొండలు చీకటితో చేతులు కలిపేశాయి. ఘాట్ రోడ్డుపైన మిణుగురు పురుగుల్లా మెరుస్తూ వెళ్తున్న బస్సులను నడకదారివెంట వెలుగుతున్న దీపాలు కవిస్తున్నాయి. శ్రీనివాస కళ్యాణ మండపాల దగ్గర ట్రాఫిక్ జామ్‌ను చూపెడుతూ “పెండ్లిండ్ల కాలం గదా. వొగిటే జనం!”. అన్నాడు బత్తయ్య. సైకిల్ బైరాగి పట్టెడ వైపుకు తిరుగుతూనే సల్మాన్ “భయ్యాకా ఖేల్ ఖతమ్... అబ్ ఖతమ్ ఖతమ్” అని మళ్లీ పాడసాగాడు. బత్తయ్య పొంగుగొస్తున్న గసను అణుచుకుంటూ” నోర్మూసు కోరా!” అని కేకేశాడు.

“మా వూర్‌లో మా భయ్యా అన్నీ జూటే బాత్ బతాయా అన్నా! యహా పెద్ద యిల్లు కిరాయికుంది అనీ, పని అచ్చా చల్తా అని, పైసా బహుత్ కమాతా అని అన్నీ జూటీ బాత్ బోలా.... అబ్ మా బాబీకి సచ్ మాలూమ్ హోగయా... అబ్ దేఖో తమాషా... బయ్యాకా ఖేల్ ఖతమ్.... బాబీకా ఖేల్ షురూ...” సల్మాన్ మళ్లీ రాగం తీశాడు.

వేగంగా వస్తున్న స్కూటర్ వొకటి వక్కనుంచీ గీపెడుతూ తుర్రుమంది. కంగారుపడుతూ పక్కకు తప్పుకోబోయిన బత్తయ్య కాలు ఫెడలుపైనుంచి జారింది. తగిలిన చోటనే దెబ్బతగలడంతో బత్తయ్య నొప్పితో కెవ్వుమని అరిచాడు.

“నువ్వు యిదర్ బైటో అన్నా నేను ఫెడల్ తొక్కతా” అంటూ సల్మాన్ సైకిల్ స్టాండు పట్టుకున్నాడు.. వెనక సీటు పైన కూర్చొని కాస్సేపు సేదతీరిన తర్వాత “ఇంక తిరుక్కోని రానని జెప్పేసి పోతివికదా! మళ్ళీ ఎందుకొచ్చినావు సల్మాన్?” అని అడిగాడు బత్తయ్య.



త్యాగరాయ గానసభలో జి.వి.ఆర్. ఇంటర్నేషనల్ కల్చరల్ ఫౌండేషన్ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ‘సాహితీ కిరణం’ మాసపత్రికను దూరదర్శన్ సంచాలకులు పాలకుర్తి మధుసూదనరావు ఆవిష్కరిస్తున్న దృశ్యం. చిత్రంలో టివి 9 యాంకర్ బద్రి, సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరు సుబ్బారావు, సంస్థ కార్యదర్శి లోకం కృష్ణయ్య, డా॥ సి. నారాయణరెడ్డి, ప్రగతి కళామండలి అధ్యక్షులు నూతలపాటి సాంబయ్య ఉన్నారు.

"వహా మేర్ గావ్ లో కామ్ నహీ అన్నా... జోబిడీ కో రిపేరీ కర్నా... పైసా కమానా... పైసా కేలియా ఆనాహీ పడా..." అన్నాడు సల్మాన్.

"వస్తా వస్తా మీవదినను గూడా పిల్చుకొనొచ్చేసినావు. ఇంక మీరేం తిరుక్కొనిపోతార్లే! ఈ ఊర్లోనే మీ అన్న బిడ్డల్ని గూడా గనుక్కొని కాపురం చేసుకుంటా ఉండిపోతాడు అంటూ బత్తయ్య యీల వేయసాగాడు.

"హొయిసా నహీహోతా అన్నా! తోడీ దిన్ అవుర్ కామ్... పాంచ్ మైనే... సాల్ యా దోసాల్... బస్ యే హమారా గావ్‌నై అన్నా! యీ వూర్లో మేం వుండం అన్నా! మేరాగావ్‌కో జానా... జానాహీ హోగా... జానాహీ హోగా..." సల్మాన్ పాట పాడసాగాడు.

సైకిల్ అన్నమయ్య సర్కిల్ దాటి, దక్షిణ దిశగా పరిగెత్తసాగింది. రోడ్డుప్రక్కన బ్రాందీ షాపులముందు సంరంభం ప్రారంభమవుతుంది. వైకుంఠపురం ద్వారం దగ్గర చిన్న చిన్న కొట్ల ముందు పలహారాల అమ్మకం హుషారుగా సాగుతోంది. కాస్త దూరంగా సాగాక యిండ్లు పలచబడ్డాయి.

"ఆ అంగిడి దగ్గర సైకిల్నాపు సల్మానా! బియ్యమూ, పప్పు కావాల అన్నాడు బత్తయ్య. కొట్టుదగ్గిరి పనిముగిశాక సైకిల్ మళ్ళీ పరుగెత్తడం ప్రారంభించింది.

దూరంనుంచీ విస్తరించుకుంటూ వస్తున్న వూరు దీపాల వరదలా కనబడుతోంది. పిచ్చి మొక్కలు పెరుగుతున్న మైదానంలో కడుతున్న ఇండ్ల దగ్గర గుడ్డిదీపాలు కాపలా కాస్తున్నాయి.

దళసరిగా అద్దళం పూసుకున్న పగటి వేషగాడి మొఖంలా వికృతంగా కనబడుతున్న యింటిముందు సైకిలు ఆగింది. ఇంకా తలుపులు బిగించని ప్రహరీగోడ పెద్ద పెద్ద రంధ్రాలతో వికారంగా కనబడుతోంది. తలుపులు తగిలించిన కిటికీలతో యిల్లు చుట్టూ రంధ్రాలు పడిన రాక్షస పాత్రలా అసహ్యంగా నిలబడి ఉంది. ప్రహరీగోడకు అనించిన రకరకాల ఆకారాల పాలరాతి బండలు చీకట్లో జంతువులేవో నిలబడినట్టుగా కనబడుతున్నాయి. ఇంటిచుట్టూ పడిన ఖాళీ పాలితిన్ కవర్లు, కరెంటు సామాన్ల అట్టపెట్టెలు, చినిగిన గోతాలు, దినపత్రికల అవశేషాలు, యీదురు గాలితో ఆడుకుంటున్నాయి.

ఇంకా సున్నం కొట్టని సిమెంటు గోడల వరండాలో కూచున్న స్త్రీ పైకిలేచి "యే యరవకాడ పోయి నోడివి? యిప్పుడా రావటం?" అని బత్తయ్యను కసిరింది.

బత్తయ్య చేతుల్లోని పొట్లాలను ఆమెకిచ్చాక "తేజూ తమ్ముడు- సల్మాను... యిప్పుడే వాళ్ళూరు నుంచి వచ్చినాడు. తేజూ పెండ్లాం గూడా వచ్చుండాది" అన్నాడు. ఆమె మూతి మూడు వంకర్లు తిప్పుతూ ప్రహరీ గోడకు అనుకొని ఉన్న వాచ్‌మేన్ గుడిసెలోకి వెళ్ళిపోయింది. ఆమె కొంగుపట్టుకున్న వాడిలా బత్తయ్య కూడా గుడిసెలోకి వెళ్లిపోయాడు.

సల్మాన్ "భయ్యాకా కామ్ ఖతమ్... అవుర్ యహా కామ్ పూరా బాకీ..." అని పాడుతూ గదులన్నీ తిరగసాగాడు. వాయువ్య దిశలోని మాస్టర్ బెడ్రూం స్కర్టింగ్ తప్ప మిగిలిన బండల లేయింగ్ పనంతా పూర్తయి వుంది. హాల్లో పాలరాతి బండలు వోమూలలో సర్దుకుని ఉన్నాయి. మరోమూల సిమెంట్ మూటలు, తెల్ల సిమెంట్ బస్తా, బండలు కోసే మిషనూ పని కోసం ఎదురు చూస్తున్నాయి. గోడపైన స్విచ్‌బోర్డుల్లో వెలుగుతున్న ఎరుపురంగు స్విచ్‌లు చీకట్లో తిరుగుతున్న అడవి జంతువుల కళ్లల్లా గోరగిస్తున్నాయి. సల్మాన్ వరండాలోకి తిరిగొచ్చి పాన్‌పరాగ్ పొడి తీసి నోటబెట్టుకొని, పిట్టగోడ పైన కూర్చున్నాడు.

వుత్తరాన కొండల దగ్గరినుంచీ కాంతిగా కరిగిన కాలం నగరపు శివార్ల దగ్గరికొచ్చేసరికి ఆగిపోయి ఘనీభవించినట్టుగా కనబడుతోంది. మట్టిరోడ్డుపైన అప్పుడప్పుడు వెళ్తున్న వాహనాలు, ఆసరికే నిద్రపోతున్న పరిసరాల్ని మందలిస్తున్నాయి. పిచ్చి మొక్కల చుట్టూ మిణుగురు పురుగులు, గానుగెద్దుల్లా తిరుగుతున్నాయి.

కాసేపటి తర్వాత గుడిసెలోంచి బయటకొచ్చిన బత్తయ్య "అప్పుడే తూగేసినావా సల్మానూ!" అని పలకరించాడు. అరమూసిన కళ్ళతో జోగుతూ కలగంటున్నట్టుగా కనిపిస్తున్న సల్మాన్ పిచ్చి నవ్వు నవ్వి "పోయిన ఐత్‌వార్ యీటయానికి మాగావ్‌లో మా అమ్మికి రోటీలు రుద్ది యిస్తావుంటి అన్నా!" అన్నాడు.

సవకంతో నేలపైనే దుమ్మునవతలికి చిమ్మేశాక బీడీ గాల్చుకుంటూ కూర్చుని "వచ్చి రెండు నెళ్ళుగా లేదు... అప్పుడే మీ వూరిపైకి గాలి మళ్ళిందా నీగ్గూడా!" అని నవ్వేశాడు. తర్వాత "అంత యిడిసి పెట్టలేకుండా ఉండేటప్పుడు ఇంత దూరం వచ్చేదెందుకు? మీ దేశంలో కయ్యాకాలవా లేవా? సేద్దమో గీద్దమో వుండాదా? యిక్కడేమైనా వరుంబడి మానావురిగా వస్తావుండదా?... అన్నీ యిడుసుకోని వచ్చినాంక వూరో వూరో అని అంగలార్చేదెందుకు?"


స్వగృహ ఫుడ్స్
Swagruha® Foods
Opp : P.W.D. Grounds, M.G. Road, VIJAYAWADA - 10
Phone : 2475763, Fax : 0866 - 2480200.
Eluru Road (Canara Bank Building).
Near Vijaya Talkies, Vijayawada - 520 002. Ph : 6626263.
10/2, Arundelpet, Guntur - 522 002. Ph : 2235350.
Visit us : www.swagruhafoods.net

అని ప్రశ్నించాడు.

సమాధానంగా సల్మాన్ మరో పిచ్చినవ్వు నవ్వాడు.

"అవన్నీ అట్ల పెట్టు... ముందిప్పుడు నీ భోజనం సంగతేంది?" అని బత్తయ్య పెద్దగా నవ్వాడు.

సల్మాన్ పెదవుల్ని సాగదీసి "భయ్యా రోటీలంపిస్తాడులే అన్నా! అన్నాడు.

"నువ్వు రాంగానే వాళ్ళు మీ ఊరికి పోవాలని చెప్పుల్లో కాళ్ళు బెట్టుకోనుండారు. నేను ముందంటే నేను ముందని గిచ్చి జెగడాలకు పోతా వుండారు. వాళ్ళొచ్చినట్టే, నీకు తిండి దెచ్చినట్లే... యీ గెతిగా లాగితే యీ యింట్లో బండలేసేపని ఎప్పటికి ముగిసేట్టు? ఆ యింటిగల్లాయినకు యింకా ఎన్ని నెలలు బాడిగింట్లో దొర్లాలని రాసిపెట్టుండాదో!" అంటూ బత్తయ్య పెద్దగా ఆవులించాడు.

"మా ఆద్మీ మా గావ్‌కు పోయినా దస్‌దిన్‌కో, బీస్ దిన్‌కో వాపస్ వచ్చేస్తారు అన్నా! మీ కామ్‌కేమీ బదనాం జరగదు. ఇస్ గర్‌కో దేఖో... అబీ కరెంట్ కామ్ బాకీ హై... ప్లంబర్ కామ్ వహీ పడాహై... కిడికీకి దర్వాజోం బనానా హై... యివి అన్నీ అయ్యేకి టయిం పడాతాది. మా కామ్ కూడా అప్పటికి ఖతమ్ హోతా.. గర్‌వాలేకో గుస్సా ఆనా మామూలీ... మనకామ్ వాళ్ళకేం తెలుస్తుంది అన్నా!" అంటూ సల్మాన్ కూడా ఆవులించాడు.

చీకటిలోంచి పుట్టుకొస్తున్నట్టుగా సైకిలొకటి మట్టిరోడ్డుపైన ప్రహరీగోడముందు ఆగింది. వెనక సీట్లోంచీ జిప్‌బాగ్‌తో బాటూ దిగిన ముదస్సర్‌తో "వో తీన్ సౌ మేరా బాబీకో దేనా బులానక్కోరే..." అని హెచ్చరిస్తున్నాడు ఫరూఖ్...

"వీళ్ళిద్దరూ ఎప్పుడు కలిసిపోయి నారు? ఎంత వొద్దిగా వస్తావుండారో చూడు" అంటూ బత్తయ్య ఆనందంగా నవ్వాడు.

జిప్ బాగ్‌ను వరండాలో పడేశాక "కల్ సవేరే పెహలా రేల్‌కో జానా... తేజూ ముజ్‌కో పచ్చీస్ సౌ దియా... మై జాతాహూ!" అన్నాడు ముదస్సర్ ఆనందంగా...

"యీ స్నువర్‌ను చూడు అన్నా! వీడు నన్ను మోసం జేసి గావ్‌కు పోతావుండాడు... వీడు బడా టక్కర్ అన్నా!" ఫరూఖ్ గూడా నవ్వడానికే ప్రయత్నిస్తున్నాడు.

ముదస్సర్ కిందకూచున్నాక "వో రేల్ కితనాబజా నికల్ తా? జనరల్ బోగీమే సీట్ మిల్‌తా యానై? టికెట్ కో క్యూమే ఖడానా? టికెట్ కితనాహువా? తుమ్ పాంచ్‌బజే ముజ్‌కో టేషన్‌కో లేజానా? వో రేల్ యిటార్సీకో కబ్ జాతా?? వహాసే జేపూర్ గాడీ కితనా బజే ఆతా?" అంటూ ప్రశ్నలు అడగడంలోనే సంతృప్తి పడసాగాడు.

ఫరూఖ్ వరండాగోడపైన కూర్చొని కాళ్ళు కిందికి వదిలి బీడీ వెలిగించుకున్నాక వాడు ఎప్పుడు వస్తాడో అడుగు అన్నా.. జల్దీగా రమ్మని చెప్పు అన్నా! బాద్‌మే నేనూ పోవాల" అన్నాడు.

ముదస్సర్ ఉలిక్కిపడి "మై వాపస్ ఆతానై. వహా ముజ్‌కో జ్యాదా కామ్ హై..." అని తల అడ్డంగా తిప్పాడు.

"తుమ్ గడ్‌బిడ్ హోనక్కో భయ్యా! వో కిదర్ జాయేగా? దస్ పంద్రాదిన్‌మే వాపస్ ఆతే దేఖో..." అన్నాడు సల్మాన్ నీల్గుతూ...

"మై తుమ్‌జైసే జూటీ బాత్ నై బోల్‌తే... నేను వాపస్ రాను... రాను" అని కేరింతలు కొట్టాడు ముదస్సర్.

గిన్నెకు కట్టిన చీటీగుడ్డను విప్పి, రొట్టెలను బయటికి తీశాడు ఫరూఖ్... సల్మాన్ చిన్న సత్తు కారియర్ను విప్పి సబ్జీ అందుకున్నాడు. బత్తయ్య ఇంటిలోంచి పెద్దచెంబుతో నీళ్ళు తీసుకొచ్చి వాళ్ళ ముందు పెట్టాడు.

"తుమ్ బీ ఆకర్ తోడా కావోరే! భూఖ్ నై?" అని ముదస్సర్‌ను పిలిచాడు ఫరూఖ్.

కళ్ళు మూసుకుని పడుకున్న ముదస్సర్ జిప్ బ్యాగును గట్టిగా పట్టుకొని "అబ్ భూక్‌నై... టేషన్ మే సవేరే రోటీ మిల్‌తా.. యా నై? దోపెహర్ రోటీ కోస్సీ టేషన్‌మే మిల్‌తా? యహా టేషన్‌మే పాక్ కర్‌కో జానా పడతా క్యా?" అని గొణిగాడు.

"కల్ కీ బాత్ కల్... అబ్ ఆకర్ కావోరే!" సల్మాన్ కసిరాడు. ఎంతకూ ముదస్సర్ లేవకపోవ డంతో "కల్ కో గావ్‌కు పోతాడు గద అన్నా! అందుకే భూక్ లేదు వానికి..." అంటూ సల్మాన్ పళ్ళన్నీ కన్పించేలా నవ్వాడు.

బత్తయ్య పైకిలేచి "తేజూ పెండ్లాంను పలుకరించినాడా లేదా?" అని అడుగుతూ చిలిపి నవ్వు నవ్వాడు.

వున్‌కో బహుత్ షరమ్ అన్నా! మేము ఉండేదాకా శిర్ పైకెత్తలేదు..." అంటూ ఫరూక్ గొల్లున నవ్వాడు.

అబ్ భయ్యాకా ఖేల్ ఖతమ్, బాబీకా ఖేల్ షురూ, భయ్యాకా ఖేల్ ఖతమ్... బాబీకా ఖేల్ షురూ...సల్మాన్ మళ్లీ పెద్దగా పాడసాగాడు.

"మొగుడు పెండ్లాం కొట్లాట యెంచేపులే.. యీ వరకు అంతా నద్దుమణిగి పోయ్యుంటాది. పొద్దన్నించీ మీతో గూడా పనిచేసి వొళ్ళంతా అలసి పొయ్యింది. నేను కూడా పడుకుంటాను. తెల్లారితో టేషన్‌కు పొయ్యేటప్పుడు చెప్పేసిపోండి." అని మాట్లాడుతూనే బత్తయ్య గుడిసెలోకి వెళ్ళిపోయాడు.

"అబ్ వాచ్‌మెన్‌కా ఖేల్ ఖతమ్... వున్ కా బీవీకా ఖేల్ షురూ... అంటూ సల్మాన్ పాడసాగాడు.

రొట్టెల కంచాన్ని గుడ్డతో కట్టేశాక, పక్కకు జరిపి అబ్ మైభీ సోనా అన్నాడు ఫరూఖ్ పడుకుంటూ...

జిప్ బాగ్ పైన తలపెట్టుకుని పడుకున్న ముదస్సర్ కేసి చేయి చాపుతూ, "వో దేఖో వో కల్ సవేరే జానేవాలా... అబ్ కైసే సోతాహై దేఖో" అంటూ సల్మాన్ ఎగతాళి చేశాడు.

వుత్తరాన కొండలు చీకటితో కలిసిపోవడంతో నడకదారి వెంట వెలుగుతున్న దీపాలు ఆకాశంలోకి పారిపోతున్నట్టుగా కనబడుతున్నాయి. చీకటి పరచుకున్న వూరిలోపల వెలుగు తున్న వీధి దీపాలు నల్లటి వలలో తగులుకున్న పావురాయిల్లా బిక్కు బిక్కుమంటున్నాయి. ఆకాశంలో చుక్కలు దారితప్పి నిలబడిపోయాయి. ఊరి బయట కొత్తగా విస్తరిస్తున్న కృష్ణానగర్‌లో ఇప్పుడిప్పుడే కడుతున్న ఇండ్లు చీకటిలో వొద్దికగా సంసారం చేస్తున్నాయి. ఇంకా పూర్తిగాని ఇండ్లను గుడ్డిదీపాలు పహారా కాస్తున్నాయి.

నడిరాత్రి మెలకువ వచ్చి నప్పుడు గుడిసెలోంచి బయటకొచ్చాడు బత్తయ్య, వరండాలో పడుకున్న




**224 పేజీలతో**

**80 మంది ప్రముఖ రచయితలతో,**

**మల్లాది వెంకట కృష్ణమూర్తి**

**సెంటర్‌స్ప్రెడ్‌తో 'చినుకు'**

**నాలుగవ వార్షిక ప్రత్యేక సంచిక**

**వెల రు.35/- (పోస్టేజితో సహా).**

కావలసినవారు ఎం.ఓ. ద్వారా 'చినుకు' కార్యాలయానికి పంపించగలరు.

చినుకు మాసపత్రిక, దత్తాస్ నయాబజార్,
రాజ్ యువరాజ్ థియేటర్స్ ఎదురుగా,
గాంధీనగర్, విజయవాడ - 520 003.

0866-6640595, E-mail : editor_chinuku@yahoo.com

ముగ్గురు యువకుల శరీరాలు గురకలు తీస్తున్నాయి. ముదస్సర్ తన జిప్ బాగ్ పైన్నుంచీ కిందకు దొర్లిపోయి ఉంది. ఫరూఖ్ నిద్రలోనే పలవరిస్తు న్నాడు. సల్మాన్ నోరంతా తెరచుకొని జొల్లు కారుతుం డగా గురకపెడుతున్నాడు. బత్తయ్య ఇంటిచుట్టూ రెండు ప్రదక్షిణాలు చేశాక, నిట్టూరుస్తూ జిప్‌బాగ్ తీసుకొని గుడిసెలోకి వెళ్ళిపోయాడు.

వుత్తరాన ఆకాశంలోకి వెళ్తున్న దీపాలు జాగారం చేస్తూనే ఉన్నాయి. ఊరిని కప్పిన దీపాల కాంతి పొగమంచుగా మారి వణుకుడు తెప్పిస్తుంది. ఇంటిచుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలమధ్య కీటకాలు వేటాడుకుంటున్నాయి. ఇంటిలోపల వరండాలో గుడ్డి విద్యుద్దీపం దగ్గర బల్లులు, రెక్కల పురుగులు దాగుడుమూతలాడుకుంటున్నాయి. మాటు మణిగిన ఊరిలోపల రైళ్ళుమాత్రం కాలాన్ని లెక్కబెడు తున్నట్టుగా కూతలు కూస్తూనే ఉన్నాయి. తూర్పున ఆకాశంలో నలుపురంగు గాఢమైన నీలంరంగు లోనికి మారుతుంది.

బయటనుంచి కలకలమేదో చెవులకు సోకగానే నిద్రపోతున్న బత్తయ్య ఉలిక్కిపడి దిగ్గున లేచి కూర్చున్నాడు. ఎవరో మెడపట్టుకొని గెంటినట్టుగా గుడిసె బయటకు విసురుకొచ్చాడు. నీడలాంటి ఆకారమొకటి ప్రహరీదాటి రోడ్డుపైకి పరుగెడుతూ కనిపించింది. వరండాలో పడుకున్న ఫరూఖ్ పక్కన గొంతుక్కూచున్న సల్మాన్ "అన్నా! అన్నా! ఫరూఖ్... హోగయా! పూరా గజబ్ హోగయా! వో ముదస్సర్ సైతాన్ అన్నా.. వో యిస్‌కో మారా... ఖూనీ కర్‌దియా అన్నా! అల్లా మై క్యా కరూం అల్లా" అంటూ పెద్దగా ఏడవసాగాడు.

ఊడిపోతున్న పంచను గట్టిగా పట్టుకుంటూ బత్తయ్య వొక్క గెంతుతో వరండాలోకి దూకి ఫరూక్‌కేసి చూశాడు. నుదిటిపైన్నుంచీ కారుతున్న రక్తంతో ఫరూఖ్ తలవెంట్రుకలు తడిసిపోయి ఉన్నాయి. అతడి ముఖంలో నివ్వెరపాటు అలాగే నిలబడి పోయి ఉంది. కనురెప్పలు మూతపడి ఉన్నాయి. పెదవులు టప టప కొట్టుకుంటున్నాయి. అర చేతులు తెరుచుకుంటూ, మూసుకుంటూ అల్లాడుతున్నాయి. పాదాలు విలవిలా కొట్టుకుంటున్నాయి.

'వో ముదస్సర్ ఇస్‌కో మార్‌కర్ దౌడ్‌దియా అన్నా! యే మర్‌గయా అన్నా! మై క్యా కరూం అల్లా!' సల్మాన్ చేతులు పెద్దగా తిప్పుతూ నోరంతా తెరచి పెద్దగా ఏడవసాగాడు. పూరింటిలోంచి లేచి బయట కొచ్చిన బత్తయ్య భార్య నిశ్చేష్టురాలై నిలబడి పోయింది.

వంగి ఫరూఖ్ చేయి పట్టుకున్నాక గమ్మునుండు ఇంకా బతికే ఉండాడు. తిన్నగా ఆస్పత్రికెత్తుకొనిపోతే బతికిపోతాడు. ఆటోనో, రిక్షానో తేపో అని అరిచాడు.

"ఈ టయింలో యిప్పుడు ఆటో, రిగ్షా ముష్కిల్ అన్నా యే మర్‌గయా అన్నా!" సల్మాన్ మాటలు ఏడుపుతో కలిసి ముద్దుముద్దగా వెలువడసాగాయి.

"యేమే! ఆపక్క కలుజు దగ్గర వాచ్‌మేన్‌కు రిగ్షా ఉండాలా! పోయి చూడు అని భార్యను కేకేశాడు బత్తయ్య. ఆమె చీకటిలోనే ముందుకు పరుగెత్తింది. బత్తయ్య సవకాన్ని తడిపి ఫరూఖ్ తలకు బిగించి కట్టాడు. అతడు శరీరాన్ని పైకెత్తి పట్టుకున్న సల్మాన్ తన చేతులు రక్తంతో తడిసిపోవడం కన్పించగానే ఎలుగెత్తి ఏడవసాగాడు.

"ముందు సైకిల్ స్టాండు తియ్యి... యెనకాల కూచ్చోబెడతాను. నువ్వు పడిపోకుండా పట్టుకో. నేను హ్యాండిల్ పట్టుకొని తోస్తాను. ఆస్పత్రికి బిన్నాగా చేర్చాలా. అని పురమాయించాడు బత్తయ్య.

స్టాండుపైన కూర్చోబెట్టిన ఫరూఖ్ శరీరం విరిగి మునగ కొమ్మలా వాలిపోయింది. బత్తయ్య బలాన్నంతా వుగ్గబట్టుకుని సైకిల్ ముందుకునెట్టాడు. వాలిపోతున్న ఫరూఖ్ శరీరాన్ని గట్టిగా పట్టుకుంటూ సల్మా ఏడుపు కొనసాగించాడు. చీకటిని నెడుతున్న నీడల్లా మూడు ఆకారాలు ముందుకు కదిలాయి.

కలుజుదగ్గర వాచ్‌మేన్ భార్యతో పాటు ఎదురొచ్చిన బత్తయ్య భార్య "ఆ మడిసి లేడు మామా ఊరికి పోయినాడంట రిగ్షా మాత్రం ఉండాది" అని అరిచింది.

"రిగ్షానిట్టా తోసకరా! గసబోస్తూ అరిచిన బత్తయ్యగొంతు పులిపైన దూకుతూ అరిచిన జింకపిల్ల కేకలా బీభత్సంగా ప్రతిధ్వనించింది.

"టైర్లలో గాలుండాదో లేదో!" అంది కలుజు దగ్గరి వాచ్‌మెన్ భార్య కంగారుగా...

ఆమె మాటలు వినబడనట్టుగా బత్తయ్య ఎడమచేత్తో ఫరూఖ్‌ను పట్టుకున్నాక హ్యాండిల్ పైన్నుంచీ కుడిచేతిని తీసేశాడు. సైకిల్ అలాగే దప్పుమని కిందపడిపోయింది. సల్మాన్ మరోవైపు పట్టుకొని ఎత్తుకోగానే బత్తయ్య ఫరూఖ్ శరీరాన్నలాగే రిక్షా సీటులో కుదేశాడు. చాలా సేపటి తర్వాత ఫరూఖ్ గొంతులోంచీ మూలుగులాంటి శబ్దం బయటకు తోసుకొచ్చింది. సల్మాన్ సీటుపైన కూర్చొని ఫరూఖ్ శరీరాన్ని అబ్బులించి పట్టుకున్నాడు. బత్తయ్య పంచెను తీసి భుజంపైన వేసుకున్నాడు. పొడవాటి నిక్కరులోంచీ అతడి నల్లటి కాళ్ళు పట్టుజారిపోతున్నట్టుగా వణుకుతూ కన్పిస్తున్నాయి. సీటుపైకెక్కి బలమంతా ఉపయోగిస్తూ ఫెడల్స్ తొక్కసాగాడు.

ఇప్పుడిప్పుడే పలుచబడుతున్న చీకటిలో కొండల అంచులు మాత్రం లీలామాత్రంగా కనబడు తున్నాయి. చీకటిలో పడివున్న రోడ్డుకు ఇంకా స్మారకం రాలేదు. రిక్షా పద్మావతి కాలేజీముందు నుంచి వచ్చి చిత్తూరు రోడ్డులోనికి తిరిగింది.

"ఇస్‌కో కయిబార్ బోలా మై... వో ముదస్సర్ సైతాన్... బేయిమాన్... దుష్మన్... వుస్ సే ఖేల్ నక్కోరే... కర్‌కో మై బోలా..." యేసునానీ... ఉస్‌కా బాగ్ ఉస్‌కో దేదేవ్... కర్కో మై సతాయా?... వే సునానీ వో ఖూనీ కర్‌దియా..." సల్మాన్ ఏడుస్తూనే చెప్పుకుపోతున్నాడు.

"రేత్రి మలిజాంకాడ లేచొచ్చి మీరంతా నిద్ర పోతా ఉండారు. ఆ ముదస్సర్‌గాడు వాని బాగ్గను కూడా ఇడిసిపెట్టి దొర్లుతా వున్నాడు. ఈ నడుమ మన ఇండ్ల కాడ దొంగతనాలు జాస్తి అయినాయి. దుడ్డూ దస్కం ఉండే సంచి కదా ఎవడైనా ఎత్తుకొని పోతాడేమోనని ఎత్తుకొని బొయ్యి గుడిసెలో భద్రం చేసినా అన్నాడు...." బత్తయ్య పొంగుకొస్తున్న గసల మధ్యలో...

"అయ్యో అన్నా!! ఆ ముదస్సర్ బెయిమాన్ సైతాన్... ఆ జిప్పు బాగు తీసి దాచిపెట్టినాడని, జావ్ పోనీకుండా టకరా యిస్తా ఉండాడని, ఫరూఖ్‌కో మారా! ఫరూఖ్ లేదని సచ్ బోలా... మగర్ వో... సునానీ.... యిస్ కో మార్ కర్ దౌడ్ లియా! బడా మార్బుల్ లేకర్ ఇస్‌కా సిర్‌పర్ గిరాయా...." సల్మాన్ మరింత పెద్దగా ఏడ్వసాగాడు.

రిక్షా తొక్కుతున్న బత్తయ్య వెన్నుపాములోకి క్రూరజంతువేదో జరజరపాకినట్లయింది. అతడి శరీరం చెమటతో తడిసి ముద్దయిపోసాగింది. అతడు పెద్దగా ఊపిరి పీలుస్తూ వదులుతున్నప్పుడల్లా రిక్షా పూర్తిగా కదిలిపోతోంది. రిక్షాలో సల్మాన్ వొడిలో పడి ఉన్న ఫరూఖ్ శరీరం చలవరాయిబండలా బరువెక్కుతుంది. యేడుస్తూ వెనుదిరిగి చూసిన సల్మాన్ తమ రిక్షాను చీకటి కొమ్మలేవో తరుముతున్నట్టుగా అన్పించగానే ఫరూక్ శరీరాన్ని గట్టిగా కౌగిలించుకున్నాడు.

ముసల్మానుల యిద్గాలోంచి పెరిగి, రోడ్డుపై కొచ్చిన కానగ చెట్టుకొమ్మలు బత్తయ్యకు పెనవేసు కుంటున్న పాముల్లాకనిపించాయి. మరికాస్తదూరం వచ్చాక ఖబరస్తాన్‌లోంచీ పెరిగి రోడ్డుపైకి బారలు చాపుతున్న వేప కొమ్మలు కనబడగానే ఫరూఖ్ కలవరించిన పీపల్ జేడ్ గుర్తుకొచ్చి బత్తయ్య భయంతో వణికిపోతూ ఊరికిపోతాను, అని నిజంగానే మనందరి సొంతవూరికి బయల్దేరేసినావా ఫరూఖా!" అని ఏడవసాగాడు.